నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి..
www.suryaa.com

EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
గురువారం
03-04-2025
పేజీలు: 02



## థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఇవాళ థాయ్ రాజధాని బ్యాంకాక్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానికి అక్కడ ఎయిర్‌పోర్ట్‌లో ఘన స్వాగతం లభించింది. థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్ర ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ థాయ్ పర్యటకు వెళ్లారు. ఇవాళ, రేపు ఆ దేశంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు.



# కంచ గచ్చి భూముల వ్యవహారంలో సుప్రీం కీలక ఆదేశాలు!



కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సర్వోన్నత న్యాయస్థానం కీలక ఆదేశలు జారీ చేసింది. నేటి మధ్యాహ్నం 3.30 గంటల వరకు భూములపై నివేదిక ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. తెలంగాణ ప్రభుత్వం విక్రయించాలనుకున్న భూములను స్వయంగా సందర్శించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. తుది ఆదేశాలు జారీ చేసే వరకు భూముల్లో ఎలాంటి పనులు చేపట్టకూడదని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా హైకోర్టులో విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని పేర్కొంది. భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో పిటిషన్‌పై విచారించింది. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్‌కు ఆదేశాలు జారీ చేసింది. మధ్యాహ్నం 3.30 గంటలకు తుది ఉత్తర్వులు జారీ చేస్తామని.. అప్పటి వరకు చెట్లు నరకొద్దని ధర్మాసనం ఆదేశించింది. అయితే, కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంలో అత్యవసరంగా విచారణ జరుపాలంటూ పిటిషన్ తరఫు న్యాయవాదులు ధర్మాసనాన్ని కోరారు. వన్యప్రాణులు ఉన్న చోట భూములను చదును చేయాలంటే.. ముందుగా నిపుణుల కమిటీతో అధ్యయనం చేయాల్సి ఉంటుందని.. అలాంటివేమీ చేయకుండా ప్రభుత్వం భూమిని చదును చేసే పనులు చేపడుతోందని పిటిషర్ తరఫు న్యాయవాది ఆరోపించారు. పర్యావరణానికి హానీ కలిగించేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని.. గతంలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన మార్గదర్శకాలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. గత కొద్ది రోజులుగా భూములు చదును చేస్తున్న చోట ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని పిటిషనర్ సుప్రీంకోర్టుకు తెలిపారు. పర్యావరణానికి హానీ కలిగించేలా ప్రభుత్వం చేస్తున్న పనులపై వెంటనే విచారణ జరపాలని జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఎదుట ప్రస్తావించారు. ఈ మేరకు కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. భూములను పరిశీలించి నివేదిక ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్‌ను ఆదేశించింది.

**ఒక్క చెట్టు కూడా నరకొద్దు..**

**సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు బిగ్ షాక్!**



హెచ్సీయూ కంచ భూముల వివాదంపై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వం విక్రయించాలన్న భూములను సందర్శించి మధ్యాహ్నం 3.30 గంటలకు నివేదిక అందించాలని హైకోర్టు రిజిస్ట్రారును అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. 30 ఏళ్లుగా భూమి వివాదంలో ఉందని, అటవీ భూమి అని ఆధారాలు లేవని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు చెట్లు నరకవద్దని సీఎస్ ను సుప్రీంకోర్టు ఆదేశించింది. హైకోర్టులో జరిగే ప్రొసీడింగ్స్ పై సుప్రీంకోర్టు ఎటువంటి స్టే ఇవ్వడం లేదు.

## వట్టిపోయిన భీమా నది.. తంగడి లిఫ్ట్ నీరందక తల్లడిల్లుతున్న రైతులు

నారాయణపేట జిల్లా కృష్ణ మండలం భీమా నది పరివాహక రైతులు సాగు నీటికి సంకట స్థితిని ఎదుర్కొంటున్నారు. దాదాపు రెండు నెలలుగా ఎగువనున్న కర్ణాటక నుంచి భీమాకు సాగునీటిని విడుదల కాకపోవడంతో వరి పంటలకు సరిపడా సాగునీరందక రైతులు కంట నీరు పెడుతున్నారు. కృష్ణానది ప్రధాన ఉపనదులలో ఒకటైన భీమా.. మహారాష్ట్రలోని పశ్చిమ కనుమలలో పుట్టి ఆగ్నేయ దిక్కున మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణలో ప్రవహిస్తూ కృష్ణానదిలో కలుస్తుంది. 2004లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకులు రైతులకు భీమా నది ద్వారా సాగునీరు అందించేందుకు నారాయణపేట జిల్లాలోని కృష్ణ మండలం తంగడి గ్రామం వద్ద లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఏర్పాటు చేశారు.దీని ద్వారా మండలంలోని సుకూర్ లింగంపల్లి, అయినాపూర్, కుసుమూర్తి, తంగడి గ్రామాల శివారు రైతులకు చెందిన1000 ఎకరాలకు సాగునీరు అందుతున్నది. కొన్నాళ్ల క్రితం కర్ణాటకలోని ఎగువన ఉన్న గూడూరు వద్ద బ్రిడ్జి కం బ్యారేజీని నిర్మించడంతో దిగువన ఉన్న తెలంగాణ రైతులు పంటలకు సాగునీరందక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ఏడాది భీమా నది కింద రబీ వరి సాగు చేపట్టిన రైతులకు పంట పొట్ట దశలోనే సాగునీటి ఇబ్బందులతో పాటు కరెంటు కష్టాలు తోడవడంతో దిగుడుబడులపై పూర్తిగా ఆశలు వదులుకున్నారు. గతేడాది అంతంత మాత్రమే వరి పంటలు సాగు చేసిన రైతులు ఈ ఏడాది ఆరంభంలో ఊరించిన వర్షాలకు ఆశపడి పెద్ద మొత్తంలో రెండో పంట ఖరీఫ్ సాగుకు పూనుకున్నారు.

## ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై విచారణ.. తుది తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీం

ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై సుప్రీంకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ బెంచ్ ఎదుట స్పీకర్ కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధింపుపై ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవన్నారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైందని.. ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని తెలిపారు. రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైందని.. ప్రస్తుత అంశానికి సరిపోదని సింఘ్వి పేర్కొన్నారు. అయితే, జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ రాణా కేసులో జోక్యం చేసుకొని అనర్హత విధించిందని ప్రస్తావించారు.మీ దృష్టిలో 'రీజనబుల్ టైమ్' అంటే ఏంటని సింఘ్విని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతుందని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన వ్యాఖ్యలను మరోసారి ధర్మాసనం ఎదుట పాడి కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచైనా రక్షణ ఉంటుందని భావించారని న్యాయవాది సుందరం పేర్కొన్నారు. కనీసం సీఎం స్వీయ నియంత్రణ పాటించలేరా?.. గతంలో ఎలాంటి ఘనే జరిగిన తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా? అని అంటూ సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయని సింఘ్వి తెలుపగా.. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతమని పక్కన ధర్మాసనం పక్కనపెట్టింది. సీఎం మాటలు కోర్టు ధిక్కారం కిందకు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తాము సంయమనం పాటిస్తున్నామని.. మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తే కోర్టు కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూశారని స్పీకర్ కార్యదర్శి తరఫు న్యాయవాది పేర్కొనగా.. సింగిల్ జడ్జి సూచనలు పాటిస్తే కేసు ఇక్కడి వరకు వచ్చేది కాదని.. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన తర్వాతే నోటీసులు ఇచ్చారని జస్టిస్ గవాయ్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలుగా గెలిచి.. కాంగ్రెస్‌లో చేరినవారిపై అనర్హతపై సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై బుధ, గురువారాల్లో విచారణ జరిపిన ద్విసభ్య ధర్మాసనం.. తుది తీర్పును రిజర్వ్ చేసింది.

## కేసరి 2 ట్రైలర్ రిలీజ్



బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'కేసరి చాప్టర్ 2'. మాధవన్, రెజీనా కసాండ్రా, అనన్య పాండే కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు కరణ్ సింగ్ త్యాగీ దర్శకత్వం వహిస్తుండగా.. ధర్మ ప్రొడక్షన్ బ్యానర్‌పై కరణ్ జోహార్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం.భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో అత్యంత దురదృష్టమైన, హేయమైన సంఘటనగా నిలిచిపోయిన ఘటనలలో జలియన్ వాలాబాగ్ ఉదాంతం ఒకటి. బ్రిటిష్ పాలకుల దుశ్చర్యకు వందలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ ఘటనకు సంబంధించి ఉదాంతం జరిగిన తర్వాత పరిణమాలకు సంబంధించి ఈ సినిమా రాబోతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది.



## ఐశ్వర్య మీనన్ హాట్ లుక్స్

తమిళంలో వరసగా సినిమాలు చేస్తూ నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న తెలుగు హీరోయిన్ ఐశ్వర్యా మీనన్. ఈ అమ్మడు నిఖిల్ స్పై మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈ సినిమా హిట్ అందుకోకపోవడంతో ఈ నటికి కూడా అంతగా క్రేజ్ రాలేదనే చెప్పాలి.అంతే కాకుండా స్పై మూవీ తర్వాత ఐశ్వర్యా మీనన్‌కు అవకాశాలు కూడా అంతగా రాలేదు. ఈ సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మ కార్తికేయ సరసన భజే వాయు వేగం సినిమాలో నటించి మెప్పించింది. కానీ ఈ మూవీ కూడా డిజాస్టర్ అయ్యింది.దీంతో ఈ నటికి టాలీవుడ్‌లో ఎక్కవగా అవకాశాలు రావడం లేదని సమాచారం. సినిమాలు లేకపోయినా ఈ ముద్దుగుమ్మకు టాలీవుడ్‌లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుంది.

## డబ్బు కోసం ఇంత దిగజారాలా?:కేటీఆర్



హైదరాబాద్ భవిష్యత్ తరాల కోసం విద్యార్థులు కొట్లాడుతుంటే.. సీఎం రేవంత్‌రెడ్డి నాలుగుకోట్ల మందికి ప్రతినిధివనే ఇంగితం నీకుందా? సిగ్గు అనిపిస్తలేదా? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బుల కోసం ఇంత దిగజారాలా? ఇంత తప్పుడు పనులు చేయాలా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 'రోజుకు సీఎం 18గంటలు పని చేస్తానని చెప్పకుంటడు ముఖ్యమంత్రి. పది నిమిషాలు ఓ మనిషిలా, తండ్రిలా, ఓ తాతలా భవిష్యత్ తరాలపై సోయితో పని చేయాలని ముఖ్యమంత్రికి చెబుతున్నా.

## తెలంగాణలో బర్డ్ ఫ్లూ కలకలం



తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కలవరపెడుతోంది. మొన్నటి వరకు ఈ భయం విపరీతంగా వ్యాపించింది. అంతా సద్దుమణిగిందనుకునేలోపే మళ్లీ వైరస్ విజృంభిస్తోంది. ఇటీవల ఏపీలో బర్డ్ఫ్లూతో రెండేళ్ల బాలిక మృతి చెందినట్టు ICMR ధృవీకరించింది. దీంతో మళ్లీ భయం మొదలైంది. తాజాగా హైదరాబాద్లోనూ బర్డ్ ఫ్లూ వేగంగా వ్యాపిస్తోంది. అబ్దుల్లాపూర్మెట్లోని ఓ కోళ్ల ఫామ్లో వేలాది కోళ్లు మృత్యువాత పడ్డాయి. కొత్తగూడెం ప్రాంతంలోని సాయిగణేశ్ పౌల్ట్రీ ఫాంలో గత నెల 24వ తేదీ నుంచి ప్రతిరోజూ 200 నుంచి 300 కోళ్లు చనిపోతుండడంతో ఫామ్ యజమాని రాజశేఖర్రెడ్డికి అనుమానం వచ్చింది.

**వరుసగా కోళ్లు చనిపోవడంతో..**

దీంతో వెటర్నరీ అధికారులను సంప్రదించాడు. అధికారులు అక్కడికి చేరుకుని ఫామ్లోని కోళ్ల రక్త నమూనాలను ల్యాబ్కు పంపారు. బెర్డ్ఫ్లూతో కోళ్లు చనిపోతున్నాయని నివేదిక వచ్చింది. దీంతో చనిపోయిన కోళ్లతో పాటు బతికి ఉన్న కోళ్లను సైతం జేసీఈ సాయంతో ఒక పెద్ద గుంత తీసి పాతిపెట్టారు. ఫామ్ యజమాని స్పందిస్తూ వరుసగా కోళ్లు చనిపోవడంతో తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపాడు. సంబంధిత వెటర్నరీ అధికారులను వివరణ కోరేందుకు మీడియా ప్రతినిధులు ప్రయత్నించగా స్పందించలేదు.




## సిద్ధు జొన్నలగడ్డ జాక్ ట్రైలర్ రిలీజ్

యువ కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ తాజాగా నటిస్తున్న చిత్రం జాక్. కొంచెం క్రాక్ అనేది ట్యాగ్‌లైన్. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకి శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బి.వి.ఎస్. ఎన్. ప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యం లోనే మువీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే సిద్ధు జొన్నలగడ్డ జాక్ అనే ప్రయివేట్ స్పై ఏజెంట్‌గా నటించబోతున్నట్లు తెలుస్తుంది.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



## వక్ఫ్ బిల్లును లోక్‌సభలో 'బుల్‌డోజ్' చేశారు: సోనియా గాంధీ

వక్ఫ్ బిల్లును లోక్‌సభలో 'బుల్‌డోజ్' చేశారని కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియా గాంధీ విమర్శించారు. వివాదాస్పద పరిస్థితులు, ఉద్రిక్త వాతావరణం మధ్య లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు-2024 ఆమోదం పొందిందని అన్నారు. వక్ఫ్ బిల్లు విషయంలో తమ పార్టీ వైఖరి స్పష్టంగా ఉందని సోనియా తెలిపారు. ఈ బిల్లును రాజ్యాంగంపై దారుణమైన దాడిగా ఆమె అభివర్ణించారు.దేశ రాజకీయాల్లో తీవ్ర వివాదానికి కారణమైన వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించిన విషయం తెలిసిందే. నేడు ఈ బిల్లు రాజ్యసభ ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఎగువ సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించడానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశమైంది. గురువారం ఉదయం పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సోనియా గాంధీ మాట్లాడారు. లోక్‌సభ ప్రొసీడింగ్స్‌ను బుల్‌డోజ్ చేశారని ఆరోపించారు. 12 గంటల పాటు చర్చించినప్పటికీ ప్రతిపక్షాల సభ్యులకు ఎక్కువగా మాట్లాడే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. ఈ బిల్లు దేశ ప్రయోజనాలు, ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మారుతుందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. నేడు ఈ బిల్లు ఎగువ సభ ముందుకు రాబోతోందని.. ఇక్కడ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పార్టీ సభ్యులకు సూచించారు. ప్రతిపక్ష పార్టీల సమన్వయంతో రాజ్యసభలో ఈ బిల్లును తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కేవలం కాగితానికి పరిమితం చేస్తూ మోదీ ప్రభుత్వం దేశాన్ని అగాధంలోకి నెడుతోందని, రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడమే బీజేపీ ప్రధాన ఉద్దేశమని సోనియాగాంధీ ఆరోపించారు. భారత దేశాన్ని తమ నిఘా నేత్రంగా మార్చుకోవాలని మోదీ ప్రభుత్వ ఉద్దేశాన్ని బహిర్గతం చేయాలని నేతలకు సూచించారు. కాగా, వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించిన విషయం తెలిసిందే. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు ఈ బిల్లును కేంద్ర న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్‌సభలో ప్రవేశపెట్టగా.. 12 గంటల పాటు అంటే అర్ధరాత్రి 12 వరకూ దీనిపై చర్చ సాగింది. అనంతరం ఓటింగ్ జరిగింది. ఈ బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు వేశారు.



## తెలంగాణలో మరో ఎయిర్‌పోర్ట్‌కు వాయుసేన గ్రీన్ సిగ్నల్


ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రోజు రానే వచ్చింది. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న విమానాశ్రయ కల నెరవేరబోతోంది. అడవుల జిల్లా ఆదిలాబాద్‌లో త్వరలోనే విమానం ఎగరబోతోంది. ఆదిలాబాద్ పౌరవిమానాశ్రయానికి వాయుసేన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అటు ప్రజలు ఇటు పార్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఆరు నెలల వ్యవధిలోనే రెండు ఎయిర్ పోర్టులకు అనుమతులు సాధించడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి దక్కిన ఫలితమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హర్షం వ్యక్తం చేయగా, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ నగేష్ కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఓకే చెప్పింది. విమానాశ్రయంతో పాటు వాయుసేన శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు లేఖలో తెలిపింది. ఈ శుభవార్తతో ఆదిలాబాద్ ప్రజానీకం మురిసిపోతోంది. పార్టీలకు అతీతంగా ఆదిలాబాద్ విమానశ్రయ ఏర్పాటు అంశంపై హర్షం వ్యక్తమవుతోంది. మామునూరు ఏర్పాటు తరహాలోనే ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ అనుమతుల ఘనత మాదంటే మాదంటున్నాయి అధికార, ప్రతిపక్షాలు. ఏది ఏమైనా దశాబ్దాల కల నెరవేరబోతుండటంతో ఇన్నాళ్లకైనా అడవుల జిల్లాకు మంచి రోజులు రాబోతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తోంది జిల్లా ప్రజానికం. ఆదిలాబాద్ విమానశ్రయ కల ఇప్పటి కాదు.. స్వాతంత్ర్యానికి ముందే ఇక్కడ విమానాలు ఎగిరిన ఘన చరిత్ర జిల్లా సొంతం. నిజాం కాలంలో యుద్ధవిమానాలకు ఊపిరిపోసిన చరిత్ర ఆదిలాబాద్‌కు ఉంది. 1930లోనే యుద్ధభూమికి వెళ్లే యుద్ధ విమానాలకు ఇంధనం నింపడానికి ఏకంగా 369 ఎకరాల భూమిలో ఏరోడ్రోమ్‌ను స్థాపించారు అప్పటి నిజాం రాజులు. 1947లో స్వాతంత్ర్యానంతరం ఈ ఏరోడ్రమ్ భారత వైమానిక దళం నియంత్రణలోకి వెళ్లాయి. 1970 చివరి వరకు పైలట్లకు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగించే హెలికాప్టర్లకు ఇంధనం నింపే కేంద్రంగా ఉపయోగించారు. 2014లో ఏరోడ్రోమ్‌ను పూర్తి స్థాయి వైమానిక దళ స్టేషన్‌గా మార్చాలని IAF ప్రతిపాదించింది. అదిగో అప్పటినుండి ఇప్పటి దాకా ఆ ఏరోడ్రమ్ లో ఎప్పుడెప్పుడు విమానం ఎగురుతుందా.. మా జిల్లా తలరాత ఎప్పుడు మారుతుందా అని ఎదురు చూడటం తప్ప, కల సాకారమయ్యే ఆశ కనిపించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చింది జిల్లా ప్రజానీకం. ఎట్టకేలకు వాయి సేన గ్రీన్ సిగ్నల్ తో ఆకాశమంతా ఆశలను మోసుకొచ్చినట్టైంది.

## మమతా ప్రభుత్వానికి షాక్.. 25వేల టీచర్ల నియామకాలను రద్దు చేసిన సుప్రీంకోర్టు



పశ్చిమ బెంగాల్ లో మమతా బెనర్జీ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ చేపట్టిన టీచర్ల నియామకాల రద్దు చేస్తూ కోల్ కతా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు సమర్థించింది. 2016లో చేపట్టిన 25వేల టీచర్లు,బోధనేతర సిబ్బంది నియామకాన్ని రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు ఇదివరకే ఉత్తర్వులు జారీ చేసింది. టీచర్ల నియమాక ప్రక్రియ చట్టవిరుద్ధంగా ఉందని కోల్ కతా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులో జోక్యం చేసుకునేందుకు ఎలాంటి కారణం కనిపించడం లేదని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ పీవీ సంజయ్ కుమార్ తో కూడిన ధర్మాసనం పేర్కొంది. మూడు నెలల్లో కొత్త ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని కోర్టు మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని కోరింది. కొత్త నియామక ప్రక్రియలో ఉత్తీర్ణులైనవారు 2016లోని నియామకం అయినప్పటినుంచి పొందిన జీతాన్ని తిరిగి ఇవ్వాల్సిన అవసరం లేదని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ కొత్త ఎంపిక ప్రక్రియలో ఉత్తీర్ణులు కాకపోతే జీతం తిరిగి చెల్లించాల్సి ఉంటుందన్నారు. అయితే ప్రస్తుతం పోస్టింగ్ లో ఉన్న దివ్యాంగులకు కోర్టు సడలింపు ఇచ్చింది. వారిని ఉద్యోగంలో కొనసాగించాలని పేర్కొంది. పశ్చిమ బెంగాల్ లో 2016లో నియమితులైన సుమారు 24 వేల మంది టీచర్లు, నాన్ టీచర్ల నియామకాలను కలకత్తా హైకోర్టు రద్దు చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లలో నియామకాల కోసం అనుసరించిన ఎంపిక ప్రక్రియ చట్టవిరుద్ధంగా ఉందని ప్రకటిస్తూ ఆ ఉద్యోగాలు పొందిన వారి అపాయింట్ మెంట్లను రద్దు చేసింది. ఆ టీచర్లంతా వారు పొందిన జీతాలను 12 శాతం వడ్డీతో వెనక్కి ఇచ్చేయాలని ఆదేశించింది. అప్పట్లో ఇది దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. క్యాన్సర్ తో బాధపడుతున్న సోమా దాస్ అనే వ్యక్తికి మాత్రం మినహాయింపు ఇచ్చి ఉద్యోగంలో కొనసాగేందుకు అనుమతి ఇచ్చింది.

## ఆర్‌సీబీకి షాక్ ఇచ్చిన మహమ్మద్ సిరాజ్




ఐపీఎల్ 2025 వేలానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మహమ్మద్ సిరాజ్‌ను రిటైన్ చేయలేదు. ఫ్రాంచైజీకి ఎనిమిదేళ్లుగా ప్రాతినిధ్యం వహించిన ఈ ఫాస్ట్ బౌలర్ గుజరాత్ టైటాన్స్ జట్టుతో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాడు. అయితే, తన మాజీ జట్టుతో జరిగిన తొలి మ్యాచ్‌లోనే సిరాజ్ సునామీ సృష్టించాడు. బుధవారం చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఆర్‌సీబీ vs గుజరాత్ మ్యాచ్‌లో, సిరాజ్ తన పేస్ బౌలింగ్‌తో బెంగళూరు జట్టుకు గట్టి షాక్ ఇచ్చాడు. పవర్‌ప్లేలోనే దేవదత్ పడిక్కల్, ఫిల్ సాల్ట్ ను అవుట్ చేసి ఆర్‌సీబీను కష్టాల్లోకి నెట్టాడు. తన పాత జట్టుకు వ్యతిరేకంగా సిరాజ్ ఇచ్చిన ఈ స్టేట్మెంట్ పెర్ఫార్మెన్స్ పై సోషల్ మీడియా హోరెత్తిపోయింది. "నేను ఆర్‌సీబీ రంగుల్లో బౌలింగ్ చేసిన మొదటి బంతి నుండి, తీసిన ప్రతి వికెట్, ఆడిన ప్రతి మ్యాచ్, మీతో పంచుకున్న ప్రతి క్షణం, ప్రయాణం అసాధారణమైనది" అని సిరాజ్ పేర్కొన్నాడు. అంతేకాదు, సిరాజ్ తన తండ్రి మరణించినప్పుడు కోహ్లీ తనకు మద్దతుగా నిలిచిన విషయాన్ని కూడా గతంలో గుర్తుచేశాడు. ఇలా ఆర్‌సీబీతో ఉన్న అతని అనుబంధం భావోద్వేగపూరితమైనది. కానీ, ప్రత్యర్థి జట్టులోకి వెళ్లిన తర్వాత కూడా తనదైన శైలిలో ధాటిగా రాణించడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఆర్‌సీబీకి వ్యతిరేకంగా సిరాజ్ బౌలింగ్ చేశాక, గుజరాత్ టైటాన్స్ అధికారిక X (Twitter) ఖాతా ఒక సెటైరికల్ పోస్ట్ పెట్టింది. "ఈ రాత్రి సిరాజ్‌కి స్టంప్స్ — ముఝే క్యూ తోడా?" (నన్నెందుకు వదిలేసారు) అని గుజరాత్ ట్వీట్ చేసింది. ఈ పోస్ట్ అభిమానులను నవ్వులు చిందించేలా చేసింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన గుజరాత్ టైటాన్స్ బౌలింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్ ఆర్‌సీబీకి తొలి హోమ్ గేమ్, గుజరాత్‌కి తొలి అవే గేమ్ కావడంతో, ఇరుజట్లు సత్తాచాటేందుకు సిద్ధంగా ఉన్నాయి. గుజరాత్ కెప్టెన్ మాట్లాడుతూ, "ఇది మంచి వికెట్‌లా కనిపిస్తోంది. అన్ని విభాగాల్లో మేము మన తప్పిదాలను తగ్గించుకోవాలని చూస్తున్నాం.



## జాన్వీ కపూర్ అందాల అరాచకం

రెగ్యులర్ ఫ్రెష్ అండ్ హాట్ లుక్స్ తో యూత్‌కి పిచ్చెక్కించే జాన్వీ కపూర్ తాజాగా మరిన్ని స్టన్నింగ్ లుక్స్ పోస్ట్ చేసింది. లేలేత అందాలు ఆరబోస్తూ కుర్రకారును కవ్వించింది. దీంతో జాన్వీ షేర్ చేసిన ఈ ఫొటోస్ క్షణాల్లో వైరల్ గా మారాయి. లేలేత గ్లామర్ డోస్ దట్టించడంలో ముందు వరుసలో ఉండే ఈ భామ.. ఎక్కడా తగ్గేదే లే అంటోంది. అందాల డోస్ పెంచేసి ఆమె షేర్ చేసిన లేటెస్ట్ ఫొటోస్ చూసి కుర్రకారు పిచ్చెక్కిపోతున్నారు. ఆమె అందాన్ని తెగ పొగిడేస్తూ రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.దివంగత శ్రీదేవి కూతురిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది జాన్వీ. స్టార్ కిడ్ అనే మార్క్ పెట్టుకొని బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అలరిస్తోంది. ప్రస్తుతం సినిమాల కంటే వెబ్ సిరీస్, కమర్షియల్ యాడ్స్, ప్రమోషన్స్ కోసమే తన టైమ్ స్పెండ్ చేస్తూ.. ఇండస్ట్రీలో ఫుల్ క్రేజీ సెలబ్రిటీగా మారింది జాన్వీకపూర్.మరోవైపు సామజిక మాధ్యమాల్లో ఎక్కడ చూసినా ఆమె ఫొటోలే దర్శనమిస్తున్నాయి. పొట్టి దుస్తులతో పార్టీలకు వెళ్లడం, జిమ్ సెంటర్ల నుంచి బయటకు వస్తూ కెమెరాకు చిక్కడం ఇవన్నీ జాన్వీకి కామన్. పైగా తన హాట్ నెస్ చూపిస్తూ ఇన్‌స్టాలో కొన్ని ఫొటోస్ కూడా షేర్ చేస్తుంటుంది జాన్వీకపూర్.





## స్టైలిష్ లుక్స్ లో అదరగొట్టేసిన తారక్!

మన టాలీవుడ్ మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా ఇపుడు చేస్తున్న పలు చిత్రాలు కోసం అందరికీ తెలిసిందే. అలాగే తన లాస్ట్ భారీ హిట్ చిత్రం దేవర జపాన్ లో రిలీజ్ కోసం తారక్ అక్కడికి వెళ్లిన విషయం కూడా తెలిసిందే. మరి అక్కడ ఫుల్ స్వింగ్ లో ప్రమోషన్స్ చేసిన తారక్ తన అభిమానులకి తన లేటెస్ట్ లుక్స్ తో మాత్రం మంచి కిక్ అందిస్తున్నాడు అని చెప్పాలి. అక్కడకి వెళ్లిన నాటి నుంచి మంచి స్టైలిష్ ఫోటో షూట్స్ చేస్తూ తన నుంచి వస్తున్న ఫోటోలు కొన్ని అభిమానులకి ఆనందాన్ని పంచుతున్నాయి. ఇక ఇలా లేటెస్ట్ గా మరికొన్ని స్టైలిష్ పిక్స్ వైరల్ గా మారాయి. బ్లాక్ నెక్ టీ షర్ట్ మరియు బ్లాక్ పాంట్ లో పైన తెల్లటి డెనిమ్ షర్ట్ లో మంచి డ్యాపర్ గా కూల్ లుక్స్ లో కనిపిస్తూ తారక్ అదరగొట్టేసాడని చెప్పాలి. దీనితో ఈ పిక్స్ నందమూరి అభిమానుల నడుమ వైరల్ గా చక్కర్లు కొడుతున్నాయి. ఇక తారక్ ఇపుడూ వార్ 2, ప్రశాంత్ నీల్ సినిమాల్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే.